ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం బిజెపి శ్రేణుల అరెస్ట్

సంత్ రవిదాస్ చిత్రపటంపై సిరా చల్లడంపై జిల్లా వ్యాప్తంగా బిజెపి ఎస్సీ మోర్చ ఆధ్వర్యంలో నిరసనలు

కరీంనగర్,సెప్టెంబర్ 03 (వాయిస్ టుడే): నల్గొండ జిల్లా కేంద్రంలో బీజేపీ కార్యాలయంతో పాటు జిల్లా అధ్యక్షుడు డా. నాగం వర్షిత్ రెడ్డి నివాసంపై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేసి,ఈ సందర్భంగా కార్యాలయంలో ఉన్న ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, సామాజిక సంస్కర్త సంత్ రవిదాస్ చిత్రపటంపై నల్ల సిరా చల్లడాన్ని నిరసిస్తూ బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు కరీంనగర్ జిల్లావ్యాప్తంగా బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో అన్ని మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు.రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి , ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. పలు ప్రాంతాల్లో బిజెపి నేతలను పోలీసులు అరెస్టు చేశారు. చొప్పదండి కేంద్రంలో జరిగిన నిరసన కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం పాల్గొన్నారు.ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ గుండాగిరి, దౌర్జన్యాలకు పాల్పడుతుందని, దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. నల్గొండ బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి నివాసంలోకి కాంగ్రెస్ గుండాలు చొరబడి వస్తువులన్నీ ధ్వంసం చేయడమే కాకుండా ఆ సమయంలో ఇంట్లో ఉన్న వర్షిత్ రెడ్డి తల్లిపై కూడా భౌతిక దాడి చేయడంతో ఆమెకు గాయాలపాలై గుండెపోటు కూడా గురైందన్నారు. అంతేకాకుండా దాడుల సమయంలో కార్యాలయంలో ఉన్న మహనీయులు సంత్ రవిదాస్ జీ చిత్రపటంపై కాంగ్రెస్ దుండగులు నల్ల రంగు చల్లి ,ఆ మహనీయునీ ఇలా అవమానించడం తగదన్నారు. దళిత సమాజం,సమాజంలోని అన్ని వర్గాల మనోభావాలను కాంగ్రెస్ తీవ్రంగా గాయపరిచిందన్నారు. సంత్ రవిదాస్ చిత్రపటాన్ని అవమానించిన వారిపై సమగ్ర విచారణ జరిపి,చట్ట నిబంధనల ప్రకారం ఎస్సీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిందితులందరినీ తక్షణమే అరెస్ట్ చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ హక్కులను కాల రాస్తోందని, దాడులు చేసిన వారిని వదిలేసి పరామర్శించ దానికి వెళ్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును అరెస్టు చేయడం పై ఆయన మండిపడ్డారు.బిజెపి తిమ్మాపూర్ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు ఎలుకపెల్లి స్వామి,జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,జిల్లా ఈసీ మెంబర్ బుట్ల శ్రీనివాస్,ముప్పరపు సంపత్, మండల జనరల్ సెక్రెటరీ గొట్టిముక్కల తిరుపతిరెడ్డి,కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనాల మోహన్,బీజేవైఎం మండల అధ్యక్షులు గడ్డం అరుణ్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దుర్షేడ్ రమేష్ సీనియర్ నాయకులు తమ్మనవేణి రాజు యాదవ్,బుర్ర శ్రీనివాస్ గౌడ్,వరకోలు సమ్మయ్య, వేల్పుల ఓదేలు జంగా సునీల్ రెడ్డి,జాడి రాజు, ప్రదీప్ రెడ్డి , హరిదాస్ పాశం అజయ్, అనిల్ ,అజయ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఛార్జ్‌షీట్ కాదు కేసీఆర్ అబద్ధాల షీట్ కేటీఆర్ అక్కసు ఫీట్!

వైద్యుల అంజన్ కుమార్

కరీంనగర్,సెప్టెంబర్ 03(వాయిస్ టుడే): బిఆర్ఎస్ నాయకులు తయారు చేసిన ఛార్జీ షీట్ కేసీఆర్ అబద్ధాల షీట్ అని, కెటిఆర్ అక్కసు షీట్ అని కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షులు,కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ కేసీఆర్,కేటీఆర్ లపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం పోయి 1000 రోజులు అయిన సందర్భంగా కల్వకుంట్ల కుటుంబ ఆక్రోశం ఇది.తెలంగాణ ప్రజలు గడీలను కూల్చి 1000 రోజులు అయిన సందర్భంగా గులాబీ దొంగల ఆవేశం.తెలంగాణ ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటుంటే చూసి భరించలేని భావజాలం.ప్రజా పాలన అందిస్తున్న రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పైనా..?రుణమాఫీ అయి,రైతు భరోసా అందుకుంటూ సుభిక్షంగా,సంతోషంగా ఉన్న తెలంగాణ రైతన్నలపైనా..?70 వేల ఉద్యోగాలు అందుకున్న యువతపైనా..?15 లక్షల కొత్త రేషన్ కార్డులు అందుకుని సన్న బియ్యం తింటున్న మూడున్నర కోట్ల పేదలపైనా..?200 యూనిట్ల ఉచిత విద్యుత్‌తో తమ ఇళ్లలో కాంతులు తెచ్చుకుంటున్న 52 లక్షల కుటుంబాలపైనా..?ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో సగర్వంగా సాగిపోతున్న తెలంగాణ ఆడబిడ్డలపైనా..?ఇందిరమ్మ చీరల్లో ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తున్న అక్కా చెల్లెళ్లపైనా..?1000 బస్సులకు యజమానులైన సోదరీమణులపైనా..? పెట్రోల్ బంకులతో దూసుకుపోతున్న ఆడబిడ్డలపైనా..?4.8 లక్షల మంది ఇందిరమ్మ ఇళ్లు కట్టుకున్న పేదలపైనా..?బీసీ కులగణనపైనా..? ఎస్సీ వర్గీకరణపైనా..?ఆస్థాన రచయితలతో చెత్త రాయించుకువచ్చి పిచ్చి వాగుడు వాగితే నమ్మడానికి తెలంగాణ ప్రజలు అమాయకులు కాదు అని విమర్శించారు. ఈ పాత్రికేయ సమావేశంలో ఆర్జి పిఆర్ఎస్ జిల్లా చైర్మన్ మడుపు మోహన్,కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శులు ఇమ్రాన్,కంకణాల అనిల్,పహాడ్ ఇమ్రాన్ ఘని,శ్రీనివాస్, ఖదీర్,ప్రశాంత్ గౌడ్, పాండుర్ల విజయ్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పరిపాలన

25 లక్షల మంది రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ

ప్రతి నియోజకవర్గానికి 6500 ఇందిరమ్మ ఇండ్లు

53 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్

43 లక్షల మందికి చేయూత పెన్షన్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర,సెప్టెంబర్ 03(వాయిస్ టుడే): ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి టిఆర్ఎస్ పార్టీ నాయకులు కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారని దుయ్యబట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల సంక్షేమ పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా గంగాధరలో నిర్వహించిన సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యం పాల్గొన్నారు.ఈ సందర్భంగా గంగాధర మండల కేంద్రం నుండి మధురానగర్ చౌరస్తా వరకు రెండు కిలోమీటర్లు ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్, మధురానగర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే పూలమాల వేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 1000 రోజుల సంక్షేమ పాలన పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని 25 లక్షల మంది రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ, ప్రతి నియోజకవర్గానికి 6500 ఇందిరమ్మ ఇండ్లు,9 లక్షల మందికి రేషన్ కార్డులు,53 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్, 43 లక్షల మందికి చేయూత పెన్షన్లు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనకు నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఎనిమిది లక్షల కోట్ల అప్పుచేసి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులకు కుప్పగా మార్చాలని దుయ్యబట్టారు.ప్రతిపక్ష నాయకుడిగా వెయ్యి రోజులు అసెంబ్లీకి రాకుండా ఫామ్ హౌస్ కేసీఆర్ పరిమితమయ్యాడని ఎద్దేవా చేశారు.ప్రతిపక్ష పాత్ర పోషించలేక టిఆర్ఎస్ పార్టీ చేతికిబడిందని,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారని పేర్కొన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా సంక్షేమం ఆగదని,వెయ్యి రోజులు కాదు, తెలంగాణ రాష్ట్రంలో పదివేల రోజులు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని స్పష్టం చేశారు.1000 రోజుల సంక్షేమ పాలన సంబరాలకు విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మార్కెట్ కమిటీ చైర్మన్ లు,సింగిల్ విండో చైర్మన్ లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సంచలనాత్మక ఫలితాలకు కేంద్ర బిందువు అల్ఫోర్స్ విద్యాసంస్థలు

అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల పూర్వ విద్యార్థినికి ప్రతిష్టాత్మక సాట్ పరీక్షలో అత్యుత్తమ మార్కులు

కరీంనగర్,సెప్టెంబర్ 03 (వాయిస్ టుడే): అల్ఫోర్స్ విద్యాసంస్థలు నాణ్యమైన విద్యకు మారుపేరని మరియు విద్యా సంస్థలో విద్యానుభ్యసిస్తున్న విద్యార్థులు అత్యుత్తమ స్థానాలలో స్థిరపడడం చాలా గొప్ప విషయమని మరియు విద్యా సంస్థల విద్యా విధానానికి గొప్ప ప్రతికాని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలపూర్వ విద్యార్థిని పి.సహస్ర రెడ్డి ప్రతిష్టాత్మక సాట్ పరీక్షలో 1600 మార్కులకు గాను 1530 మార్కులు మరియు విదేశీ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశానికై నిర్వహించే స్కోరులో 9 బ్యాండ్ స్కోర్ గాను 8.5 బ్యాండ్ స్కోర్ సాధించడం చాలా గొప్ప విషయమని వారు చెప్పారు.ఈ స్కోర్ తో యూకే లోని ప్రతిష్టాత్మక వార్విక్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయంలో సీటు సాధించడం చాలా గర్వించదగ్గ విషయమని హర్షం వ్యక్తం చేస్తూ విజేతకు పుష్పగుచాన్ని అందజేసి భవిష్యత్తులోనూ మరిన్ని అద్భుతమైన విజయాలను సాధించాలని,తల్లిదండ్రుల ఆశయాల నెరవేర్చాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,సిబ్బంది, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

కరీంనగర్ కిడ్స్‌లో అంబరాన్నంటిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

కరీంనగర్,సెప్టెంబర్ 03(వాయిస్ టుడే):శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు కరీంనగర్ కిడ్స్ కేర్ సెంటర్,ఇంగ్లీష్ మీడియం స్కూల్లో కన్నుల పండుగగా ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జక్కుల గిరిబాబు శ్రీకృష్ణుడు,రాధ మరియు గోపికల వేషధారణలలో విద్యార్థులను అభినందించారు.

వర్షాకాలంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్,సెప్టెంబర్ 03 (వాయిస్ టుడే): వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నగరంలో పారిశుధ్య నిర్వహణ,దోమల నియంత్రణ, ఖాళీ స్థలాల్లో వర్షపు నీరు నిల్వ కాకుండా తీసుకోవాల్సిన చర్యలు, సీజనల్ వ్యాధుల నివారణపై కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మున్సిపల్ అధికారులు, శానిటరీ సూపర్‌వైజర్లు,శానిటరీ ఇన్‌స్పెక్టర్లు,జవాన్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని పలు డివిజన్లలో నివాస గృహాల మధ్య,ఇళ్ల చుట్టుపక్కల ఉన్న ఖాళీ స్థలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండటం వల్ల దోమల వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా,చికున్‌గున్యా వంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందన్నారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.దోమల నివారణకు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో యాంటీ లార్వా మందుల పిచికారీ, ఫాగింగ్ కార్యక్రమాలను అవసరమైన మేరకు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశం లో మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, అదనపు కమిషనర్లుసువార్థ,ఎన్.డి.అయాజ్,అసిస్టెంట్ కమిషనర్ రాజమనోహర్, శానిటరీ సూపర్‌వైజర్ శ్యామ్ రాజ్,వెటర్నరీ డాక్టర్ దుర్గాప్రసాద్, జవాన్లు,శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్లు స్వామి,రమేష్ మరియు అధికారులు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

కరీంనగర్,సెప్టెంబర్ 03 (వాయిస్ టుడే): నారాయణ హైస్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.చిన్నారులు శ్రీకృష్ణుడు,రాధా వేషధారణలో పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని, కృష్ణాష్టమి పండుగ విశిష్టతను చాటిచెప్పే పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.ఈ సందర్భంగా డిజిఎం గోపాల్ రావు,ఏజీఎం చైతన్య రావు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి.రమ్య,డీన్ సంపత్,వైస్ ప్రిన్సిపాల్ శిరీష,స్వేత,ఏవో సతీష్,పిఈటీ సుధర్శన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ విజయానికి క్షేత్రస్థాయి పునర్నిర్మాణమే కీలక పునాది

టీపీసీసీ ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్ సేడ్మకి ఆనంద్

కరీంనగర్,సెప్టెంబర్ 03(వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీ విజయానికి,ప్రజాస్వామ్య పరిరక్షణకు క్షేత్రస్థాయి నిర్మాణం అత్యంత కీలకమని టీపీసీసీ ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్ సేడ్మకి ఆనంద్ అన్నారు. డిసిసి కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ ఎస్టి సెల్ అధ్యక్షులు బానోతు శ్రావణ్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీపీసీసీ ఆదివాసి కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ సేడ్మకి ఆనంద్ రావు మాట్లాడుతూ ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ విజయానికి,ప్రజాస్వామ్య పరిరక్షణకు క్షేత్రస్థాయి నిర్మాణం అత్యంత కీలకమని అన్నారు. కేవలం రాష్ట్ర,జాతీయ నాయకత్వంతో మాత్రమే ఎన్నికల్లో గెలవలేమని,ఏఐసీసీ సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం ద్వారా గ్రామ,వార్డు,పోలింగ్ బూత్ స్థాయి వరకు పటిష్టమైన నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు.ప్రతి బూత్ కు ఒక అధ్యక్షుడితో కమిటీ వేసి,ఆ బూత్ పరిధిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో పరిశీలించాలని,గ్రామ,డివిజన్, వార్డు కమిటీలు పార్టీ విధానాలను అట్టడుగు ప్రజలకు చేరవేయాలని అన్నారు.టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,టీపీసీసీ ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ తేజావత్ శంకర్ నాయక్ ఆదేశాల మేరకు కరీంనగర్,జగిత్యాల జిల్లాల్లో ఆదివాసి కాంగ్రెస్ జిల్లా కమిటీ నిర్మాణం కోసం దరఖాస్తులు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత

మేయర్ కొలగాని శ్రీనివాస్.. పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కరీంనగర్,సెప్టెంబర్ 03 (వాయిస్ టుడే): నగర సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతున్నాయని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు.నగరంలోని 21వ డివిజన్‌లో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న బాత్రూమ్ నిర్మాణ పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. అనంతరం 44వ డివిజన్ శ్రీనగర్ కాలనీలోని సంతోషిమాత ఆలయం వద్ద చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. 62వ డివిజన్‌లో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి,ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా నాణ్యమైన సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని,ప్రజల అవసరాలకు అనుగుణంగా పారిశుధ్యం,రోడ్లు,డ్రైనేజీ తదితర సదుపాయాలను మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు.ప్రజల సహకారంతో కరీంనగర్ నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని మేయర్ స్పష్టం చేశారు.చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వరాల నర్సింగం,చాడగొండ కవిత బుచ్చిరెడ్డి,పెద్దపెల్లి శ్రీలేఖ జితేందర్, గాజ రామ శివరాం,కర్రె పద్మ అనిల్, ఎన్నం లక్ష్మీ ప్రకాష్,బీజేపీ నాయకులు కొండపల్లి సతీష్,బండి ప్రమోద్,కపిల్,మహేష్,దీపు, మున్సిపల్ అధికారులు,సిబ్బంది, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

పేద ముస్లిం మహిళలకు ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ

కరీంనగర్,సెప్టెంబర్ 03 (వాయిస్ టుడే): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మహిళా సాధికారతలో భాగంగా నగరంలో నిరుపేద ముస్లిం మైనారిటీ మహిళలకు ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఈ వృత్తి ద్వారా మహిళలు స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి సాధించాలని మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్ట నుందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ ఎస్.ఏ. మొహ్సిన్, నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అహ్మద్ అలీ, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ షమీ,64 డివిజన్ కార్పొరేటర్ పడాల అజయ్ గౌడ్, నాయకులు, సయ్యద్ హబీబుద్దీన్, మహమ్మద్ అర్షద్ అలీ, షాబాజ్, మహమ్మద్ ఇమ్రాన్,ఇమ్రాన్ ఘనీ,మాజిద్, షానవాజ్ పాల్గొన్నారు.